## క్లుప్తంగా

### బీఆర్‌ఎస్‌లోకి వలసల పర్వం



పార్టీలోకి ఆహ్వానిస్తున్న జెడ్పీచైర్మన్ మధు

మంథని: బీఆర్‌ఎస్‌లోకి వలస పర్వం కొనసాగుతోంది. నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ శ్రేణులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు జెడ్పీచైర్మన్ పుట్ట మధు తెలిపారు. నియోజకవర్గంలోని మహాదేవపూర్ మండల కాంగ్రెస్ నాయకులు శుక్రవారం జెడ్పీ చైర్మన్ నివాసంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి పుట్ట మధు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

### మహిళల భద్రతకు షీటీం పనిచేస్తుంది



అవగాహన కల్పిస్తున్న షీ టీం బృందం

రామగుండం: మహిళలు, విద్యార్థినుల భద్రతకు షీ టీం పని చేస్తుందని, సమాజంలో స్వేచ్ఛగా ఉండేందుకు షీ టీం భద్రతా వలయంగా వ్యవహరిస్తోందని షీ టీం ఏఎస్సై మల్లారెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం పట్టణంలోని సుబోధ్ హైస్కూల్‌లోని విద్యార్థినులు, మహిళా ఉపాధ్యాయులకు షీ టీం పలు భద్రతాపరమైన అంశాలపై అవగాహన కల్పించారు. పోలీస్ కానిస్టేబుల్ స్నేహలత, సురేశ్, పాఠశాల కరస్పాండెంట్ దుర్గాప్రసాద్ ఉన్నారు.

### సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

జూలపల్లి: గ్రామాల్లోని ప్రజలు, యువకులు సైబర్ మోసాలు, డ్రగ్స్ లాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై జాగ్రత్తగా ఉండాలని స్థానిక హెడ్‌కానిస్టేబుల్ శ్రావణ్‌కుమార్ సూచించారు. మండల కేంద్రంలో ఎలిగేడు, జూలపల్లి మండలాలకు చెందిన వారికి స్టేషన్ వద్ద సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పీసీలు శ్రీనివాస్, రాజేశ్, శ్రీకాంత్ ఉన్నారు.

### నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలి

యైటింక్లయిన్‌కాలనీ: గణేశ్ నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించుకోవాలని యైటింక్లయిన్‌కాలనీ నిమజ్జన నిర్వహణ కమిటీ సభ్యులు అన్నారు. శుక్రవారం యైటింక్లయిన్‌కాలనీ ప్రెస్‌భవన్‌లో మాట్లాడారు. ఈనెల 27న బుధవారం సామూహిక గణేశ్ నిమజ్జనం జరుపుకోవాలని కాలనీ గణపతి మండపాల నిర్వాహకులకు సూచించారు. దావు రాజిరెడ్డి, జగన్నాథచార్యులు, బాలయ్య, రాజమౌళి, సత్తయ్య, నరేశ్ పాల్గొన్నారు.

### నేత్రదానం మహాదానం



దోనర్ కార్డులు చూపిస్తున్న కార్మికులు

యైటింక్లయిన్‌కాలనీ: నేత్రదానం మహాదానమని సదాశయ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి అన్నారు. శుక్రవారం ఆర్జీ–2 ఏరియా ఎంవీటీసీ ట్రైనింగ్ సెంటర్‌లో నేత్ర, శరీర అవయవదానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 39 మంది యువ సింగరేణి కార్మికులు అవయవ దానానికి ముందుకు రాగా వారికి ఎంవీటీసీ మేనేజర్ మురళీకృష్ణ చేతుల మీదుగా డోనర్ కార్డులు అందించారు. సూపర్‌వైజర్ నాగెల్లి సాంబయ్య, మహేశ్, తిరుపతి, ఉద్యోగులు పాల్గొన్నారు.

### నిమజ్జనానికి ఏర్పాట్లు



సుల్తానాబాద్: వినాయక నిమజ్జనంలో నిర్వాహకులకు అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత, కమిషనర్ మల్లికార్జున్ తెలిపారు. శుక్రవారం సుల్తానాబాద్ పట్టణంలోని శాస్త్రినగర్, పూసాల, సుగ్లాంపల్లిలో చెరువుల వద్ద పారిశుధ్య కార్మికులతో ముళ్ల పొదలను తొలగించారు. కౌన్సిలర్లు శ్రీనివాస్, తిరుపతి, మమత, సంపత్ పాల్గొన్నారు.



రామగుండం: శ్రీగజానన యూత్ మండపంలో..



యైటింక్లయిన్‌కాలనీ: కుంకుమ పూజలో మహిళలు

## గణపతి మండపాల్లో కుంకుమ పూజ

గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. - సాక్షి నెట్‌వర్క్



ఓదెల: బాయమ్మపల్లెలో..



పెద్దపల్లిలోని పోచమ్మవాడలో..



సుల్తానాబాద్‌లో..



పాలకుర్తి : వర్కర్స్‌కాలనీలో కుంకుమ పూజ



ఫెర్టిలైజర్‌సిటీ: శాంతినగర్ సొసైటీలో..



రామగిరి: కల్వచర్లలో కుంకుమ పూజ



జ్యోతినగర్: ఎన్టీపీసీ పీటీఎస్‌లో..

## యాష్ ట్రాన్స్‌పోర్టు అవకాశం కల్పించాలి

గోదావరిఖని: 30ఏళ్లుగా యాష్ తరలిస్తున్న తమకే ట్రాన్స్‌పోర్టు అవకాశం కల్పించాలని యాష్ టిప్పర్ల అసోసియేషన్ అధ్యక్షుడు సంపంగి శ్రీనివాస్ కోరారు. శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యాష్ టిప్పర్లు నడుపుతూ జీవనోపాధి పొందుతున్నామని, ఇటీవల టెండర్ పొందిన ఇద్దరు కాంట్రాక్టర్ల మూలంగా ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎన్టీపీసీ బూడిదను నమ్ముకుని బతుకుతున్న 150లారీల ఓనర్లతో పాటు పరోక్షంగా ఆధారపడ్డ సుమారు వెయ్యిమందికి అన్యాయం జరుగుతుందన్నారు. 28మంది టెండర్లు వేయగా వారిలో 26మంది తమవైపు ఆలోచిస్తుండగా, ఇద్దరు మాత్రమే తమను ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఆంధ్ర పెత్తనంపై న్యాయపోరాటం చేస్తామన్నారు. సమావేశంలో నాయకులు సుమన్, సురేశ్, గుండు రాజు, పెంచాల తిరుపతి, ముత్యం అనిల్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

## బీఆర్‌ఎస్‌లో చేరిక



బీఆర్‌ఎస్ చేరిన నాయకులతో ఎమ్మెల్యే చందర్

గోదావరిఖని: పట్టణంలోని ఇల్లందు గెస్ట్‌హౌస్‌లో శుక్రవారం పలువురు యువకులు బీఆర్‌ఎస్ పార్టీలో చేరగా రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో యువకులు సిద్ద లక్ష్మీనారాయణ, బరిగల శ్రావణ్, బరిగల సందీప్, బరిగల సన్నీ, మానాల సాకేత్, బరిగల నవీన్, బరిగల రాకేశ్, మారుతి ఉన్నారు. డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్‌రావు, కార్పొరేటర్ పెంట రాజేశ్, నాయకులు నారాయణదాసు మారుతి, ఈదునూరి కిరణ్ పాల్గొన్నారు.

## స్వచ్ఛతలో గ్రామాలు ముందుండాలి

సుల్తానాబాద్‌రూరల్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు స్వచ్ఛతలో గ్రామాలు ముందుండాలని ఎంపీపీ బాలాజీరావు అన్నారు. స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా మండలంలోని కాట్నపల్లిలో శుక్రవారం స్వచ్ఛతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్‌లు మోరపెల్లి మోహన్‌రెడ్డి, ఎంపీడీవో శశికళ పాల్గొన్నారు.



ర్యాలీలో అధికారులు, ప్రజాప్రతినిధులు

**పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం**

ఎలిగేడు: ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని మెడికల్ ఆఫీసర్ నిస్సీక్రిస్టీనా అన్నారు. మండలంలోని ముప్పిరితోట, నారాయణపల్లి, నర్సాపూర్, బుర్హాన్‌మియాపేట గ్రామాల్లో శుక్రవారం మెడికల్ ఆఫీసర్ నిస్సీక్రిస్టీనా ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. డాక్టర్ శ్రావణి, సర్పంచులు ఐలయ్య, కొండయ్య, కొండాల్‌రెడ్డి, స్వప్న, ఉపసర్పంచ్ సబ్బు శ్రీధర్, ఆరోగ్య విద్యాబోధకురాలు రాజేశ్వరిదేవి పాల్గొన్నారు.

## కొంకటికి అభినందనలు



పుష్పగుచ్ఛం అందజేస్తున్న సతీశ్‌కుమార్

రామగుండం: రామగుండం మాజీ మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడిగా నియమితులైన విషయం తెలిసిందే. కాగా శుక్రవారం హైదరాబాద్ సచివాలయంలో మంత్రి కొప్పుల ఈశ్వర్, సభ్యుడు కొంకటి లక్ష్మీనారాయణను రామగుండం కార్పొరేటర్ కన్నూరి సతీశ్‌కుమార్ కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.

## సంక్షిప్త వార్తలు

**✦రోడ్ల నిర్మాణానికి రూ.20కోట్లు మంజూరు**

ధర్మారం: ధర్మపురి నియోజకవర్గంలోని వివిధ మండల కేంద్రాల్లో జంక్షన్ల విస్తరణ, ఫోర్‌లైన్ డివైడర్, డ్రైనేజీ నిర్మాణాలకు రూ.20కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. ధర్మారం మండల కేంద్రంలో డివైడర్, డ్రైనేజీ నిర్మాణానికి రూ.14.50కోట్లు ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించినట్లు వివరించారు. ధర్మపురి మండలం రాయపట్నం జంక్షన్ కోదాడ రహదారి కూడలి అభివృద్ధి, విస్తరణ కోసం రూ.3.50కోట్లు, ఎండపల్లి మండల రాజారాంపల్లి చౌరస్తా జంక్షన్ విస్తరణలో భాగంగా అభివృద్ధి కోసం రూ.2కోట్ల నిధులు ప్రభుత్వ నుంచి మంజూరు చేయించినట్లు మంత్రి వెల్లడించారు.

**✦నిధుల దుర్వినియోగంపై ఫిర్యాదు**

జూలపల్లి: మండలంలోని పెద్దాపూర్ గ్రామపంచాయతీలో నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపి సర్పంచ్ కంకణాల భారతిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌కు ఫిర్యాదు చేసినట్లు గ్రామస్తుడు జెల్ల కనుకయ్య చెప్పాడు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ గ్రామంలో హైమాస్ట్ లైట్లను గ్రామానికి చెందిన గుడూరి శ్రీనివాస్ వేయించగా, సర్పంచ్ వేసినట్లు 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి డ్రా చేసుకున్నారని, విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు.

**✦గృహలక్ష్మిలో అనర్హులను తొలిగించండి**

రామగిరి: గృహలక్ష్మి పథకంలో ఉన్న అనర్హులను తొలగించాలని జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ రాజు ఎంపీడీవో రమేశ్‌కు వినతి పత్రం అందజేశారు.

ముత్తారం: మండలం ఖమ్మంపల్లిలో అర్హులైన పేదలకు గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలని సర్పంచ్ సముద్రాల రమేశ్ శుక్రవారం పెద్దపల్లిలో అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీకి వినతిపత్రం అందజేశారు.

**✦కొనసాగుతున్న కార్మికుల సమ్మె**

జూలపల్లి: మధ్యాహ్న భోజన కార్మికులు చేపట్టిన సమ్మె మూడోరోజుకు చేరింది. స్థానిక ఎంఈవో కార్యాయలం ఎదుట దీక్షా శిబిరంలో పాల్గొని నిరసన తెలిపారు. కార్మికుల సంఘం మండల అధ్యక్షురాలు కళావతి, ఉపాధ్యక్షురాలు లక్ష్మి ఉన్నారు.

**✦డిమాండ్లు పరిష్కరించాలి**

కాల్వశ్రీరాంపూర్: తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని మధ్యాహ్న భోజన వర్కర్లు శుక్రవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. మధ్యాహ్న భోజన వర్కర్లు మల్లీశ్వరి, ఐలక్క, కొమురమ్మ, లక్ష్మి, రాజేశ్వరి, విజయ పాల్గొన్నారు.

**✦మండలవ్యాప్తంగా స్వచ్ఛ శుక్రవారం**

జూలపల్లి: మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో స్వచ్ఛ శుక్రవారం నిర్వహించారు. ఎంపీడీవో నాగులపల్లె, తేలుకుంటలో పాల్గొని పర్యవేక్షించారు.

**✦ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి చూపించాలి**

కమాన్‌పూర్: మండలంలో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు చేసిన అభివృద్ధిని ప్రజలకు చూపించాలని బీఆర్‌ఎస్ నాయకులు ఆరోపించారు. మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. సీఎం కేసీఆర్ దళితులకు దళితబంధు అందిస్తుంటే శ్రీధర్‌బాబు జీర్ణించుకోవడం లేదన్నారు. అనిల్, సంపత్, కనుకయ్య, స్వామి, స్వామి, రమేశ్, మధు పాల్గొన్నారు.

**✦ఎమ్మార్పీఎస్ దీక్షకు మద్దతు**

గోదావరిఖనిటౌన్: ఎస్సీ వర్గీకరణ కోసం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ ఎదుట ఎమ్మార్పీఎస్ చేస్తున్న రిలే నిరాహార దీక్షకు శుక్రవారం దళిత సామాజిక హక్కుల పరిరక్షణ సమితి మద్దతు తెలిపింది. పరిరక్షణ సమితి అధ్యక్షుడు చిలుక ప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

**✦గర్రెపల్లి సర్పంచ్‌కు సన్మానం**

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని గర్రెపల్లి గ్రామం స్వచ్ఛ సర్వేక్షన్–2023కు గాను రాష్ట్ర అవార్డు అందుకున్న సందర్భంగా శుక్రవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సర్పంచ్ సుజాత, కార్యదర్శి ప్రశాంత్‌ను సన్మానించారు. లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఉన్నారు.

**✦వినాయక మండపాల వద్ద అన్నదానం**

జూలపల్లి: మండల కేంద్రంలోని ప్రశాంత్ నగర్, వైశ్య వీధిలోని వినాయక మండపాల వద్ద శుక్రవారం ప్రత్యేక పూజలు చేసి అన్నదానం చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు లోక రవీందర్‌రెడ్డి, వెంకటరమణ, రాజేశ్వర్, భగవాన్‌సింగ్, వజ్రారెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

**✦25 నుంచి మండలస్థాయి క్రీడాపోటీలు**

ధర్మారం: మండలంలోని నందిమేడారం బాలుర రెసిడెన్షియల్ విద్యాలయంలో 25, 26వ తేదీల్లో మండలస్థాయి క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి ఛాయాదేవి తెలిపారు.


## దేవస్థానం పాలకవర్గాన్ని నియమించండి



మంత్రికి జ్ఞాపిక అందిస్తున్న నాయకులు

ఓదెల: ఓదెల మల్లికార్జునస్వామి దేవస్థానం పాలకవర్గాన్ని నియమించాలని ఆలయ మాజీ చైర్మన్ మేకల మల్లేశంయాదవ్, పాలకవర్గసభ్యులు బత్తుల రమేశ్, సతీశ్, ఆరెల్లి మొండయ్య, కుమారస్వామి కోరారు. మేరకు నిర్మల్‌లో దేవదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. సౌకర్యాల కల్పనకు నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. ఆయన సానుకూలంగా స్పందించారని మేకల మల్లేశంయాదవ్ తెలిపారు.

## యాప్‌ల ద్వారా లోన్లు తీసుకోవద్దు



మాట్లాడుతున్న మంథని సీఐ సతీశ్

ముత్తారం: ఆన్‌లైన్ యాప్‌ల ద్వారా లోన్‌లు తీసుకోవద్దని మంథని సీఐ గడిగొప్పుల సతీశ్ అన్నారు. శుక్రవారం రాత్రి ముత్తారంలోని కాసర్లగడ్డలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మూఢ నమ్మకాలు, సాంఘిక దురాచారాలు, సైబర్‌నేరాలపై నిర్వహించిన సదస్సులో పోలీసు కళాబృందం చేసిన నృత్యాలు, నాటిక, ఆటపాటలు ఆకట్టుకున్నాయి. సీఐ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ముత్తారం ఎస్సై మధుసూదన్‌రావు, శ్రీనివాస్ పోలీసు కళాబృందం, కానిస్టేబుల్ రవీందర్, అశోక్ పాల్గొన్నారు.

## జీజీహెచ్‌లో ప్రమాదకరంగా ఫ్లోర్‌టైల్స్

కోల్‌సిటీ: గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి(జీజీహెచ్)లోని 85 పడకల కొత్త బ్లాక్‌లో ఫ్లోర్ టైల్స్ ప్రమాదకరంగా మారాయి. బ్లాక్‌లో విద్యుత్ సాంకేతిక సమస్యలు ఏర్పడడంతో, సంబంధిత సిబ్బంది మరమ్మతు కోసం ఓపీ విభాగాల ఎదుట ఫ్లోర్‌టైల్స్ తొలగించారు. మరమ్మతు పూర్తి చేసిన సిబ్బంది, వాటిని నిర్లక్ష్యంగా వదిలేశారు. ఫ్లోర్ టైల్స్ కంటే, తొలగించిన టైల్స్ కిందికి దిగబడి ఉన్నాయి. దీంతో డాక్టర్లను కలిసేందుకు వచ్చే పేషెంట్లు, టైల్స్‌ను గమనించకపోవడంతో కాళ్లకు తట్టుకొని కిందపడుతున్నారు. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారని పేషెంట్లు అసహనంవ్యక్తం చేస్తున్నారు.



ప్రమాదకరంగా ఉన్న ఫ్లోర్ టైల్స్

## గణపతి విగ్రహాలకు నంబర్లు కేటాయింపు

గోదావరిఖనిటౌన్: పట్టణంలోని శ్రీకోదండ రామాలయం ఆవరణలో గణేశ్ ఉత్సవ సమితి విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో నెలకొల్పబడిన గణపతులకు సీరియల్ నంబర్లను వన్‌టౌన్ సీఐ ప్రమోద్‌రావు, విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి అయోధ్య రవీందర్ ఆధ్వర్యంలో డ్రా తీసి కేటాయించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని వారు సూచించారు. ఉత్సవ సమితి అధ్యక్షుడు ఆనంద్ బాబు, వన్‌టౌన్ రెండో సీఐ ప్రసాద్‌రావు, నాయకులు కొండపర్తి లింగన్న, నేరేడుగొమ్మ వెంకటస్వామి, మేడగోని రవీందర్, మోడమ్ సురేందర్, బండ సమ్మన్న, ఇసంపల్లి వెంకన్న, సంపత్‌యాదవ్, కాస సత్యనారాయణ, ములుకుంట్ల శ్రీనివాస్, సంపత్, చక్రపాణి, జనార్దన్ పాల్గొన్నారు.



డ్రాలో పాల్గొన్న వన్‌టౌన్ సీఐ ప్రమోద్‌రావు

## ప్రభుత్వాసుపత్రిలో కార్పొరేట్ వైద్యం

సుల్తానాబాద్: ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ వైద్యం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రామగుండం జనరల్ హాస్పిటల్ ఆర్‌ఎం తిరుమలేశ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయుష్మాన్ భవ కార్యక్రమంలో భాగంగా మెగా వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరానికి 394 మంది రోగులు హాజరుకాగా 184 మంది పలు రకాల శస్త్ర చికిత్సల కోసం సిఫార్సు చేసినట్లు డీడీవో డాక్టర్ రమాదేవి తెలిపారు. ఎంపీపీ బాలాజీ రావు, హెచ్‌వోడీ డాక్టర్లు అశోక కపిల, శ్రీనివాస్, నిఖిల్, శిరోమణి, రాజీవ్ రెడ్డి, శ్రీదేవి, యమున, వేణుమాధవ్ ,మహిత, స్వామి, రాజశేఖర్, ప్రశంస, స్థానిక డాక్టర్లు రామ్మోహన్, మహేందర్, వెంకటేశ్ పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ రమాదేవి

## రాధాకృష్ణన్ బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్న మల్లన్న

ధర్మారం: మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన కటికనపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు నూతి మల్లన్నకు డాక్టర్ రాధాకృష్ణన్ బెస్ట్ టీచర్ జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు. హైదరాబాద్‌లోని సాహిత్య అకాడమీ కార్యాలయంలో అవార్డు పత్రాన్ని అందించారు. అక్టోబర్ 15న న్యూఢిల్లీలో నిర్వహించనున్న 4వ బహుజన రైటర్స్ కాన్ఫరెన్స్ వేదికపై నిర్వహించే సన్మాన కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా మల్లన్నను ఆహ్వానించారని సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ తెలిపారు.



అవార్డు అందుకుంటున్న మల్లన్న

## అంగన్‌వాడీల సమ్మెపై అసత్య ప్రచారం ఆపాలి

మంథని: అంగన్‌వాడీ ఉద్యోగులు చేస్తున్న సమ్మెపై ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేశ్ అన్నారు. శుక్రవారం వర్షంలో గొడుగులతో నిరసన తెలిపారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26వేలకు పెంచాలని డిమాండ్ చేస్తే ఇతర రాష్ట్రాల కంటే ఎక్కువ ఇస్తున్నామని మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడటం సరికాదన్నారు. ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు సులోచన, శోభ, కృష్ణకుమారి, హరిత, సుగుణ ఉన్నారు.

**అసత్య ప్రచారాలు తగదు**

పాలకుర్తి: అంగన్‌వాడీ కార్యకర్తలు చేస్తున్న నిరవధిక సమ్మెపై రాష్ట్ర మంత్రి సత్యవతి రాథోడ్ అసత్య ప్రచారం చేస్తోందని అంగన్‌వాడీ యూనియన్ సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జ్యోతి ఆరోపించారు. మండల పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలతో కలిసి మండల తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం చెవిలో పువ్వు పెట్టుకుని వినూత్నరీతిలో నిరసన తెలిపారు. అంగన్‌వాడీ యూనియన్ గౌరవ అధ్యక్షురాలు కమలేశ్, లక్ష్మి, రాజేశ్వరి పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

## దళితులకు ద్రోహం చేశారు

• మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు

పెద్దపల్లిరూరల్: రాష్ట్రంగా ఏర్పాటైతే దళితుడే తొలిముఖ్యమంత్రి అని ప్రకటించి సీఎం.. ఆ కుర్చీ వదలడం లేదని మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు విమర్శించారు. అందుగులపల్లిలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దళితకాలనీలో ఇప్పటికీ సమస్యలే రాజ్యమేలుతున్నాయని విజయరమణరావు అన్నారు. దళితబంధు పథకం అమలు చేస్తున్నామంటూ గొప్పలు చెప్పుకోవడమేనని, ఊళ్లో ఎందరికీ దళితబంధు అందిందో చెప్పాలని అన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలపై పాలకులు ధరల భారం మోపారని ఆరోపించారు. రైతాంగానికి ఏదోమేలు చేస్తున్నట్లు చెప్పుకుంటున్నారే తప్ప వాస్తవ పరిస్థితులు అందుకు విరుద్ధగా ఉన్నాయని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అధికారం అప్పగిస్తే పేదలకు ఎంతోమేలు జరుగుతుందని అన్నారు. మున్సిపల్ మాజీ చైర్మన్ రాజయ్య, నాయకులు శ్రీనివాస్, మస్రత్, సంపత్, శ్రీనివాస్, ముడుసు సాంబిరెడ్డి, గంట రమేశ్, బొక్కల సంతోష్, సతీశ్, రాజయ్య, భూమయ్య, గౌస్, గట్టయ్య, రాజేశం, అంజయ్య, రాజు, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారంలో విజయరమణారావు

## మండపాల వద్ద డీజేలు పెడితే చర్యలు తప్పవు

సుల్తానాబాద్‌రూరల్: వినాయక చవితి ఉత్సవాల్లో డీజేలు పెడితే చట్టరీత్యా తీసుకోవడంతో పాటు డీజేలు సీజ్ చేస్తామని సీఐ జగదీష్ అన్నారు. సుల్తానాబాద్ సర్కిల్ పరిధిలోని డీజే నిర్వాహకులతో శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో సీఐ కౌన్సెలింగ్ ఇచ్చారు. డీజేలు పెట్టకుండా ముందస్తుగా తహసీల్దార్ ఎదుట డీజే నిర్వాహకులను బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఎస్సై విజేందర్, పోత్కపల్లి శ్రీధర్, జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ ఉన్నారు.

## అనర్హులకు గృహలక్ష్మి ఇచ్చారు



ముత్తారం: గృహలక్ష్మి పథకంలో ముత్తారం మండలంలోని నిరుపేదలకు కాకుండా అనర్హులకు ఇచ్చారని శుక్రవారం మహిళలు ఆందోళనకు దిగారు. గృహలక్ష్మి అందే వరకు పోరాటం చేస్తామని మహిళలు తెలిపారు.